# గత ప్రభుత్వంలో కబ్జా నేడు విముక్తి...

## ముఖ్యమంత్రి ఫొటోకు పాలాభిషేకం...రేవంత్ రెడ్డి కి రుణపడి ఉంటం



**గతంలో ప్రజా జ్యోతి దినపత్రిక ప్రచురించిన కథనానికి హర్షం వ్యక్తం చేసిన ప్రజలు**

మనోహరాబాద్ గత ప్రభుత్వంలో గ్రామానికి చెందిన 11.37 గుంటల భూమి కొందరు కబ్జా చేసి ఖరీజ్ కథా ను కొందరు దళారులు కబ్జా చేసి రిజిస్ట్రేషన్ చేస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు..కబ్జా కు గురైన 11.37 గుంటల భూమిని తిరిగి ప్రభుత్వ భూమిగా రికార్డ్ లో పొందుపరచడం పట్ల హర్షం వక్తం చేస్తూ ఇట్టి భూమిని గ్రామ ప్రయోజనాలకోసం కేటాయించాలి అని కోరారు.బుధవారం,గ్రామ పంచాయతీ దగర గ్రామస్థులు సీఎం రేవంత్ రెడ్డి,ఫోటోకు పాలాభిషేకం చేస్తూ గ్రామంలో ఎందరో నీరు పెదలు ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారూ.గతంలో ప్రజా జ్యోతి పేపర్ లో ప్రచురించిన వార్తలను ప్రింట్ తీసి మేము గతంలో పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.





# నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలి.!

## ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి

## ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్.!

నర్సాపూర్, జనవరి 28 (ప్రజాజ్యోతి) మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లతో కలిసి నామినేషన్ల సరళిని పరిశీలించారు.

2లో






# ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలి

## సమన్వయంతో జాతరను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 28: తెలంగాణ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పవిత్ర ఏడుపాయల వరదుర్గా మాత జాతర ఎల్లలు దాటేలా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# చట్టాన్ని మార్చడమంటే పేదల పొట్టకొట్టడమే

- మహాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం తగదు
- వీబీ-జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తాం
- ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్న మోడీ
- కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి
- వచ్చే ఎన్నికల్లో ప్రధాని మోడీ కి బుద్ధిచెబుతాం
- తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్

2లో





యూపిఏ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడం కోసం తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని మార్చడమంటే పేదల పొట్టకొట్టడమే తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ విమర్శించారు.మహాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం ప్రధాని మోడీ కి తగదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీని బొందపెట్టేందుకు ప్రజలు సిద్ధంగాఉన్నారన్నారు.బుధవారం చిన్న శంకరంపేట మండలం కోర్వి పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పట్ల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పాల్గొనగా, ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ 2005 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కేంద్రంలో ప్రవేశపె ట్టిందని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉపాధి హామీని తీసుకొచ్చినట్లు తెలిపారు.



## ఆశ్రమాలు శాంతి దామాలు, ప్రశాంత నిలయాలు

## అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి

**-రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ**

**-శ్రీ రాజశ్యామలాదేవి వేడుకల్లో పాల్గొన్న మంత్రి**

సంగారెడ్డి , జనవరి 28, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :- ఆశ్రమాలు శాంతికి దామాలు, ప్రశాంత నిలయాలని శ్రీ రాజశ్యామలాదేవి అమ్మవారి ఆశీస్సులు, శ్రీ దత్తాత్రేయ స్వామి కృపాకటాక్షాలతో రాష్ట్రం మరింత అభివృద్ధి పదంలో పయనిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి క్రాస్‌రోడ్ వద్ద గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో నిర్వహిస్తున్న శ్రీ రాజ్యాశామాల నవరాత్రోత్సవాలు గత పది రోజులుగా కొనసాగుతున్న విషయం విధితమే . అయితే బుధవారం శ్రీ రాజశ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా అమ్మవారికి పూజలతో పాటు చండీయాగాన్ని నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. భక్తులతో కలిసి చండీ హోమం, రుద్ర యజ్ఞం పాల్గొని మహా మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, సంగారెడ్డి దత్తగిరి మహారాజ్ ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రిని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ సిద్దేశ్వరానందగిరి మహరాజ్ మాట్లాడుతూ ఈ నవరాత్రి ఉత్సవాల ఫలితం లోక కళ్యాణార్థమని తెలిపారు. అమ్మవారి దయ, కృపా కటాక్షాలు అందరికీ అందుతాయి అన్నారు. చండీ హోమ పారాయణంతో పోతిరెడ్డిపల్లి క్రాస్‌రోడ్ ప్రాంతం వేదమంత్రాలతో ప్రతిధ్వనించింది. భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రంజులు రాచ య్య స్వామి, విశ్వగిరి మహారాజ్, కార్యక్రమ ఉత్సవ కమిటీ సభ్యులు వీరేశం, బసవరాజ్, ఎం.అశోక్ బాబు, ప్రభాకర్, వైద్యనాథ్ , రాజ్ కుమార్, రామకృష్ణ శర్మ, హనుమప్ప, దత్తు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి

జహీరాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )రాజశ్యామలా దేవి అమ్మవారి ఆశీస్సులు, శ్రీ దత్తాత్రేయ స్వామి కృపాకటాక్షా లతో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆకాంక్షించారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి క్రాస్‌రోడ్ వద్ద గల దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో గత పది రోజులుగా కొనసాగుతున్న శ్రీ రాజ శ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలకు మంత్రి హాజరయ్యారు. భక్తులతో కలిసి చండీ హోమం, రుద్ర యజ్ఞం పాల్గొని మహా మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, సంగారెడ్డి దత్తగిరి మహారాజ్ ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రిని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# చట్టాన్ని మార్చడమంటే పేదల పొట్టకొట్టడమే

మెదక్ ప్రతినిధి, జనవరి 28:( ప్రజాజ్యోతి) ఈ పథకాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం మోడీ పేరును మార్చడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీనేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని ఆమె విమర్శించారు.

**వీబీ-జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.**

**మహాత్మా గాంధీ గ్రామీణ**

ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం చట్టం తేవడం దుర్మార్గమన్నారు. ఈ చట్టం తేవడం మూలంగా పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నద న్నారు. పేదలు, రాష్ట్రాలను శిక్షించేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీ–జీరామ్ జీ)గా మార్చే బిల్లును ఆమె తప్పుబట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దే శంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటు న్నదని మండిపడ్డారు. గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రా లపైమోపడం అన్యాయమ న్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించు కునే ప్రయత్నమేనని విమ ర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నీరుగార్చటం తగదని పేర్కొన్నారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు. అయితే, ప్రస్తుత బిల్లులో కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించడం, 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలుచేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను ఆపటం వల్ల కూలీలు పనికోల్పోయే అవకాశం ఉంటుందని ఎత్తిచూపారు.

**చట్టానికి ఉన్న మహాత్మాగాంధీ పేరును తొలగించి ఇప్పుడు వికసిత..**

భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గరీ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్(విబి జి రాంజీ)గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ పని దినాలను 200కి పెంచాలనీ, రోజుకూలిని రూ.307 నుంచి రూ.600 వరకు పెంచడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ఘన స్వాగతం పలికారు. అంతకుముందు గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ పిసిసి అధ్యక్షులు వి. హనుమంత రావు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పిసిసి ప్రతినిధి అనిల్, పీసీసీ ప్రతినిధి ముబాకర్ అలీ ఖాన్, దండాలయ్య చైర్మన్ సుహాసిని, దుబ్బాక ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల పురం జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సర్పంచుల పూర్వం మండల అధ్యక్షుడు అలావత్ మోహన్ నాయక్, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్,సర్పంచ్ పుల్లారావు తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలి

మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 28: తెలంగాణ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పవిత్ర ఏడుపాయల వరదుర్గా మాత జాతర ఎల్లలు దాటేలా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ.. పవిత్ర ఏడుపాయల వనదుర్గా మాత జాతరను ఘనంగా నిర్వహించాలని, జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడా లని, పార్కింగ్, విద్యుత్ , తాగునీరు బార్కెట్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. జాతర పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మరుగుదొడ్లు, చెత్త సేకరణ, బ్లీచింగ్ పౌడర్ , దోమల నివారణకు ఫాగు లాంటివి ఎప్పటికప్పుడు నిర్వహిం చాలన్నారు. వివిధ సైన్ బోర్డులు, అంబులెన్స్, మందులు, అంటూ వ్యాధులు రాకుండా చర్యలు, కోవిడ్ 19 కు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రవాణా, బస్సులు, వాహనా లు, గజ ఈతగాళ్లు, అన్ని చోట్ల సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూమ్, వివిధ స్టాల్స్, పకడ్బందీగా దర్శనానికి క్యూలైన్ ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక యంత్రాలు, స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల కోసం ప్రత్యేక స్టాల్స్ లను ఏర్పాటు చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. జాతరలో ఏ వస్తువులైన ఎక్కువ ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, జాతరలో అమ్మే తినుబండా రాలలో ఎలాంటి రంగులు కలపకుండా చూడాలని, జాతరలో 18 సంవత్సరాల వయస్సు నిండని వారికి ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించరాదన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతరను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఏడుపాయలకు వెళ్లి శనివారం వరకు జాతరకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలి.!

నర్సాపూర్, జనవరి 28 (ప్రజాజ్యోతి) ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ నామినేషన్ పత్రాలను, అభ్యర్థుల వివరాలతో కూడిన రిజిస్టర్లను కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే ప్రక్రియ కొనసాగాలని అధికారులకు స్పష్టం చేశారు.

**పారదర్శకత పాటించాలి** అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రా ల్లో తప్పులు లేకుండా చూసుకోవాలని, పత్రాలతో పాటు జతచేసే ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా సరిచూసిన తర్వాతే తీసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే పేదలకు నాణ్యమైన విద్య

## ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 28 : తెలంగాణలో ప్రభుత్వ విద్యా రంగం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ స్టేట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.బుధవారం సాయంత్రం మెదక్ పట్టణం లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన 'తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ మెదక్ జిల్లా సర్వసభ్య సమావేశం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ?ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 15శాతం నిధులు కేటాయించాలని, అప్పుడే మౌలిక సదుపాయాల కల్పన సాధ్యమవుతుందని డిమాండ్ చేశారు.? ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు అరకొర వసతులతో, ఒకరిద్దరు ఉపాధ్యాయు లతోనే నడవడం దురదృష్టకర రమని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిం చాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను బోధనకు దూరంగా ఉంచి, విద్యా సంబంధం లేని పనులు అప్పగించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.? ప్రభుత్వ పాఠశాలల మనుగడ కేవలం ఉపాధ్యాయుల వల్లనే కాకుండా,తల్లిదండ్రులు,ప్రజల చైతన్యం, నిరంతర పర్యవేక్షణ ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.?అనంతరం ఈ సమావేశంలో కమిటీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై.అశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి కె. రవి చందర్, టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి.కొండల్ రెడ్డి లు మాట్లాడుతూ.. విద్యా రంగంలో ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అశాస్త్రీయ ధోరణులను ఎండగట్టాలని, శాస్త్రీయ విద్యా విధానాల కోసం పోరాడాలని కార్యక ర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా. పిడి ఆనందం, జె. రాంచంద్రం, బి. ముత్యాలు, విద్యాసాగర్, రాజేందర్, హీరాలాల్, రెసిడెన్షియల్ టీచర్స్, పిడిఎస్ యూ విద్యార్థులు, టీపీటీఎఫ్ జిల్లాకమిటీ సభ్యులు, విద్యాభిమానులు పాల్గొన్నారు.

**?మెదక్ జిల్లా కమిటీ ఎన్నిక**

ఈ సర్వసభ్య సమావేశంలో భాగంగా మెదక్ జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాదగిరి గౌరవ అధ్యక్షులు గా డా. పిడి ఆనందం,అసోసియేట్ అధ్యక్షులు గా సంగయ్య, ఉపాధ్యక్షులుగా రాంచంద్రం,ముత్యాలు, రాంకిషన్, భుజంగరెడ్డి, జోజప్ప, ప్రధాన కార్యదర్శిగా హీరాలాల్, అసోసియేట్ ప్రధాన కార్యదర్శిగా, రాజేంద్ర ప్రసాద్ కార్యదర్శులు గా మహేష్, ఉదయ్, జీవరత్నం, విద్యా సాగర్ ఉషారాణి తదితరులు ఎన్నికయ్యారు.

# సొంత మేనిఫెస్టోతో మున్సిపల్ ఎన్నికల బరిలో సుజాత శివశంకర్

**-బిజెపి పార్టీ తరపున 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ**

**-వార్డులో గత కొంత కాలంగా సేవా కార్యక్రమాలతో మంచి గుర్తింపు**

**-ప్రజలు ఆశీర్వదిస్తే వార్డుని పేటకే ఆదర్శంగా తీర్చిదిద్దుతా**

అందోలు, జనవరి28, (ప్రజాజ్యోతి): బిజెపి పార్టీ తరపున 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సుజాత-శివశంకర్ సొంత మేనిఫెస్టోతో మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో గత కొంతకాలంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సుజాత శివశంకర్ మంచి గుర్తింపు పొందారు. ప్రజా సేవపట్ల తనకున్న నిబద్ధతను నిరూపించుకునేందుకు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలవనున్నారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా సుజాత శివశంకర్ ప్రజాజ్యోతి తో




మాట్లాడుతూ.. తాము 12వ వార్డు నుండి బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి తమను కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డులో మునుపెన్నడూ జరగని అభివృద్ధి పనులు చేసి పేటకే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ సందర్భంగా తమ సొంత మేనిఫెస్టోను విడుదల చేసారు. మేనిఫెస్టోలో భాగంగా వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణం. చదువుకునే విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగులు అందజేయడంతో పాటు బాగా చదువుకునే విద్యార్థులకు పై చదువుల కోసం ప్రోత్సాహం. పేటలో చారిత్రాత్మక కట్టడాల పునర్నిర్మాణం వాటి రక్షణ. అనువైన చోట శివాజీ విగ్రహ ఏర్పాటు. జోగిపేట ప్రాంతానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు బసవమానయ్య విగ్రహ ఏర్పాటుకు కృషి. హైస్కూల్ విద్యార్థుల నుండి డిగ్రీ చదివే విద్యార్థుల వరకు సొంతనిదులతో కంప్యూటర్ ఎడ్యుకేషన్ అందించడం. వార్డులో హైమాస్ లైట్ ఏర్పాటు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా కిట్ల పంపిణీ. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని వార్డు ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించాలని కోరారు.

# చెడు వ్యసనాలకు దూరంగా.. లక్ష్యం దిశగా..!

**బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం**

**విజ్ఞాన సదస్సులో ఏజీపీ శ్రీధర్‌రెడ్డి**

నర్సాపూర్, జనవరి 28 (ప్రజాజ్యోతి) విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాల ని, చెడు వ్యసనాలకు దూరం గా ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని నర్సాపూర్ ప్రభుత్వ సహాయ న్యాయవాది ఏజీపీశ్రీధర్‌రెడ్డి ఆకాంక్షిం చారు. బుధవారం మండల పరిధిలోని పెద్ద చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'న్యాయ విజ్ఞాన సదస్సు' నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఇందిరా జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా




హాజరై మాట్లాడారు.. చిన్న వయసులో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలతో పాటు చట్టపరమైన చిక్కులు ఎదురవు తాయని, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి విద్యార్థి కంకణబద్ధుడు కావాలన్నారు. సెల్‌ఫోన్లలో వచ్చే అనవసరపు లింకులను క్లిక్ చేసి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా, వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని, యువత అజాగ్రత్త వల్ల నిండు ప్రాణాలు బలై, కుటుంబాలు వీధిన పడే పరిస్థితి రానివ్వద్దని కోరారు. మాదక ద్రవ్యాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా, పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్.స్వరూప రాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ కుమారి, సీనియర్ న్యాయవాది కంది ప్రకాష్, రవి నాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అన్నపూర్ణ, సబిత, సుధా లక్ష్మి మరియు లీగల్ సర్వీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తీరిన నీటి కష్టాలు.. రత్నాపూర్‌లో కొత్త బోరు

**తక్షణమే స్పందించిన నవీన్ గుప్తా**

**హర్షం వ్యక్తం చేసిన.. గ్రామస్థులు**

నర్సాపూర్/శివ్వంపేట, జనవరి 28 (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడికి పరిష్కారం లభించింది. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన నవీన్ గుప్తా బుధవారం తన చొరవతో గ్రామంలో కొత్తగా బోరు బావిని వేయించారు.



**ప్రజా ప్రతినిధుల సమక్షంలో**

శివ్వంపేట సర్పంచుల ఫోరం అధ్యక్షులు, పిల్లుట్ల గ్రామ 'సర్పంచ్ బుర్ర మురళి గౌడ్' పాల్గొని పనులను పర్యవేక్షించి మాట్లాడారు.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని, నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువ నాయకులు రవీందర్, సుధాకర్, విష్ణు, జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షులు సుదర్శనం, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. తమ సమస్యపై తక్షణమే స్పందించి బోరు వేయించినందుకు గ్రామస్థులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## సొంతగూటికి చేరిన మాజీ కౌన్సిలర్ సునీల్ కుమార్

## -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి దామోదర

**అందోలు, జనవరి28, (ప్రజాజ్యోతి):** ఆందోల్–జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్ తన అనుచరులతో కలిసి తన సొంత గూటికి చేరారు. రాష్ట్రవైద్య ఆరోగ్య, సైన్స్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహా అందులో జోగిపేట మున్సిపాలిటీ ప్రాంతానికి చెందిన పలువురు నేతలను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. తుపాకుల సునీల్ కుమార్ తోపాటు వారి వెంట కన్నా అనిల్ రాజ్, బాలరాజు శేఖర్, మహేష్, రఫత్, మాలసంతోష్, నాగరాజ్, సుధాకర్, రామచందర్, సుధీర్, రాజు, బాబా, శ్రీను, రెడ్డిపల్లి శ్రీనివాస్, సాయి, ప్రణీత్, కుమార్ సత్యం, తదితరులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కష్టపడి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. అందరూ సమిష్టిగా కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి జగన్మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేందర్ గౌడ్, జి మల్లయ్య, డాకురి వెంకటేశం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ ఎదుగుదలకు తన వంతు కృషి చేస్తా: సునీల్ కుమార్**

మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పార్టీలో చేరడం తనకు సంతోషంగా ఉందని, మంత్రి దామోదర రాజనర్సింహ దూరదృష్టితో అందోలులో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై తాను తన అనుచరులతో పార్టీలో చేరినట్లు చెప్పారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో జరగని ఎన్నో అభివృద్ధి పనులు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి దామోదర చొరవతో ఆందోల్ జోగిపేట ప్రాంతం జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ కౌన్సిలర్ సునీల్ కుమార్ తెలిపారు.




# నగారా మోగడంతో రసదాయకములో రామాయంపేట మున్సిపల్ ఎన్నికలు

**ప్రతి వార్డుల్లో పెరుగుతున్న ఆశావాదులు,,,,,**

**కాంగ్రెస్కు రేబల్ల బెడద,,,,**

**, అడిగినవారికి టిఆర్ఎస్ టికెట్లు,,,,,,**

**గత ఎన్నికలకు ఇప్పటి ఎన్నికలకు పరిస్థితులు తారుమారు,,,,,**



రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 27 ఎట్టకేలకు తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్ మంగళవారం నోటిఫికేషన్ రావడంతో పోటీలు పెరిగాయి ఆశావాహులు అధిష్టానం వైపుకు పరుగులు తీస్తున్నారు. ఒకప్పుడు బి ఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం అప్పటి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అనుగ్రహం కోసం వేంపర్లాడిన అభ్యర్థులు బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాళ్ళ వేల పడ్డ గెలుపు అభ్యర్థులకే ఇస్తున్నామని అప్పటి అధినాయకులు నమ్మిన అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం బిఆర్ఎస్ పార్టీ టికెట్ల కోసమే గొప్ప వరం అనుకున్నారు. కానీ నేడు అదే తలకిందులుగా మారింది అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కాంగ్రెస్ కావడంతో ఒక్కొక్క వార్డులో ముగ్గురికి పైగా టికెట్ల కోసం పోటీ పడుతున్నారు ఎమ్మెల్యే వద్దకు పరుగులు తీస్తున్నారు మరోవైపు రెబల్ అభ్యర్థుల ప్యానెల్ కూడా రంగంలోకి తన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పోటీగా నిలబెట్ట లని పోటీలోకి దిగుతున్నారని సమాచారం కాంగ్రెస్ టికెట్ చైర్మన్ పదవి ఆశపడ్డ నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ రెబెల్ గా మారే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు బి ఆర్ఎస్ పార్టీ కైతే టికెట్లు పోటీ లేకుండా లభిస్తున్నాయని ప్రతి వార్డులోనూ గట్టి అభ్యర్థులను నిలబెట్టాలని కసరత్తు జరుగుతున్నది మున్సిపాలిటీలోని సగం పైగా వార్డుల్లో రసవత్తరమైన పోటీ నెలకొంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐదో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎలాంటి రెబల్ లేకుండా పోటీలో ఉన్నాడు కాంగ్రెస్ పార్టీకి మాత్రం అభ్యర్థి రంగంలో ఉండడంతో సీనియర్ నాయకుడు కూడా పోటికి అనుమానమే అని తెలుస్తుంది అందుకే యువజన నాయకుడు శీలం సాకేత్ రెడ్డి కూడా తనకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే ఎన్నికల్లో రోహిత్ రావు సరసన ఉండి గెలుపు బాటలో తాను కూడా పాలుపంచుకున్నాను అంటున్నాడుమంది మార్బలం యూత్ ఓట్లను తన తల్లి నీ పోటీలో నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశీర్వాదంతో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్న రామాయంపేట అభివృద్ధికి ప్రజల మద్దతు ఎంతైనా ఉంటుందని పార్టీ తరపున గెలవడం ఖాయమని తెలుపుతున్నాడు 12 వాడు కూడా రసవత్తరంగా కొనసాగే అవకాశం ఉంది గతంలో పోటీలో ఉన్న పోచమ్మల గణేష్ మూడు ఓట్లతో ఓడిపోవడం మళ్లీ అతనికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఖాయం కావడంతో సానుభూతితో పాటు పార్టీ బలం తన సామాజిక వర్గం ఓట్లు గతంలో వరకు వచ్చిన ఓట్ల శాతం అతని గెలుపు ఖాయమని గణేష్ తెలుపుతున్నాడు. కానీ బి ఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి ని రంగంలోకి దించే ఆలోచన రావడంతో కూడా 12వ వార్డు కదన రంగంగా మారే అవకాశం ఉంది ఎనిమిదవ వార్డు కూడా బిజెపి సీనియర్ నాయకుడు జంగంపల్లి శంకర్ గౌడ్ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్ అప్పటి అధికార టిఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చి 100 ఓట్లు ఓడిపోవడం మున్సిపాలిటీలోనే శంకర్ గౌడ్ పై ఎంతో సానుభూతి లభించిన సంగతి పట్టణ ప్రజలకు తెలిసిందే మళ్లీ శంకర్ గౌడ్ 8 వ వార్డు నుండి బిజెపి పార్టీ తరపున గెలుపు ఖాయమని ఊహాగానాలు షికారు చేస్తుండగా జితేందర్ గౌడ్ బి ఆర్ఎస్ నుండి ప్రముఖ సివిల్ ఇంజనీర్ జొన్నాల బాలు పోటీలోకి నామినేషన్ దాఖలు చేస్తున్నాడు. అన్ని విధాల హంగులతోమళ్ళీ శంకర్ గౌడ్ గెలుపు ఖాయమని జొన్నల బాలు బి ఆర్ఎస్ నుండి గట్టి పోటీ ఇస్తున్నాడు కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి గజవాడ నాగరాజు ఆయన శ్రీమతిని ఓసి జనరల్ అయినా ఒకటో వార్డు ఎస్సీ కాలనీ నుండి పోటీకి సిద్ధమయ్యారు బి ఆర్ఎస్ నుండి సరేనా అభ్యర్థి లభించడం లేదని రాజ సెట్ గెలుపు నల్లేరు మీద నడకా అని పరిశీలకులు అంటున్నారు. దానికి బలమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఒకటి రెండు చోట్ల మాత్రమే బి ఆర్ ఎస్ అభ్యర్థులు పోటీ ఇస్తారని పరిశీలకులు అంటున్నారు ఎన్నికల నామినేషన్ల తర్వాత ఏం జరుగుతుందో వేచి చూడాలి

# కన్నాన్ పల్లిలో సురక్ష హాస్పిటల్ వారి హెల్త్ క్యాంపు

**-గ్రామస్తుల నుండి భారీ స్పందన**

**-200 పైచిలుకు ఓపీలతో ఉచితంగా మందుల పంపిణీ**

**అందోలు, జనవరి28, (ప్రజాజ్యోతి):** సురక్ష పిల్లల హాస్పిటల్ వారి సౌజన్యంతో కన్నాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ సునిత–మహిపాల్ ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ క్యాంపుకు గ్రామస్థుల నుండి భారీ స్పందన వచ్చింది. అందోలు మండలం కన్నాన్ పల్లి గ్రామంలో బుధవారం స్థానిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో 200 పై చిలుకు ఓపీలు రాగా ఆ పిల్లలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉదయం 9 గంటలకు మొదలైన హెల్త్ క్యాంపుకు గ్రామంలోని చిన్నపిల్లలను తల్లిదండ్రులు తమ కూడా తీసుకువచ్చి, పిల్లల విషయంలో వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల గురించి వివరించి, మెరుగైన ఆరోగ్యం, పిల్లల్లో మంచి ఎదుగుదలకు తీసుకోవలసిన ఆహారం వంటి విషయాలను పిల్లల డాక్టర్ విద్యాసాగర్ నుండి అడిగి తెలుసుకున్నారు.

**పోషకాహార లోపం కారణంగా పిల్లల్లో సరైన ఎదుగుదల లేదు**

గ్రామంలో జరిగిన మెడికల్ క్యాంపు సందర్భంగా మేము గ్రామంలో సుమారు 200 మంది పిల్లలను పరీక్షించాం. మెజారిటీ పిల్లల్లో పోషకాహార లోపం కారణంగా ఎదుగుదల మందగించింది. కొంతమంది పిల్లలకు థైరాయిడ్ పరీక్షలు అవసరమైనట్లు సూచించాం. వారు మా జోగిపేట లోని సురక్ష పిల్లల ఆసుపత్రికి ఎప్పుడు వచ్చినా ఉచిత ఓపితో అవసరమైన ట్రీట్మెంట్ చేస్తామని తెలిపారు.

**పిల్లల మెరుగైన ఆరోగ్యం కోసం గ్రామంలో మెడికల్ క్యాంపు: ప్రవీణ్ ముదిరాజ్**

పిల్లల మెరుగైన ఆరోగ్యం కోసం గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహణకు సురక్ష పిల్లల ఆసుపత్రి వారిని బుధవారం గ్రామానికి ఆహ్వానించినట్లు అందోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. ఈ క్యాంపు సందర్భంగా సుమారు 200 మంది



పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటే బాగా చదవగలుగుతారు. ఆరోగ్యకరమైన శరీరం ఆరోగ్యకరమైన ఆలోచనలకు నిలయంగా ఉంటుంది. అవసరమైన పోషకాహారం అందించాలని తద్వారా వారి పిల్లల ఎదుగుదలకు ఆటంకం లేకుండా చూడాలని తల్లిదండ్రుల కు సూచించినట్లు తెలిపారు. గ్రామంలో మెడికల్ క్యాంపు ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ సునీత మహిపాల్, ఉపసర్పంచ్, పెంటయ్య, వార్డు మెంబర్లు, మోహన్, కవిత ప్రభు, మాజీ ఎంపిటిసి బాలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ రావు, మొరబోయిన కృష్ణ, రమేష్ గౌడ్, దుర్గయ్య, మొగులయ్య, ఆంజనేయులు, మణికంఠ, రమేష్, సుధాకర్, చెంద్రయ్య పాల్గొన్నారు.



## 108 అంబులెన్సు పనితీరుపై సమీక్ష నిర్వహించిన సంగారెడ్డి జిల్లా బృంద నిర్వాహకులు.. ఆడిటర్ ఫకీర్ దాస్

కల్హే ర్. 28. జనవరి ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో ఉపయోగం లో ఉన్న వాహనం యొక్క తీరును పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఒక్క ట108 ఊవంద ఎనిమిది వాహన సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించడానికి ఆడిటర్ బృందం ఫకీర్ దాస్.. పీఎం సంపత్ కుమార్. ఈఎం హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గల్లో రోగులకు అత్యవసర సమయాలలో సేవలు అందిస్తున్న ఒక్క 108 వాహనాన్ని తనిఖీ నిర్వహించారు వాహనం యొక్క పనితీరు మరియు శుభ్రతపై వాహనంలో అందుబాటులో ఉండే. ఆక్సిజన్ మోతాదు. అత్యవసర మందుల యొక్క ఉపయోగించే తీరుపై సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి జిల్లా ఉన్నారు. ఉన్నత అధికారులు తనకి సమయంలో ఈఎంటి కొచ్చేరి నారాయణ పైలట్ సత్యనారాయణ ఉన్నారు.

## జిల్లాలో 26 నామినేషన్లుతప్పులు లేకుండా నామినేషన్ పత్రాలు నింపాలి



జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మెదక్ ప్రతినిధి జనవరి 28 ( ప్రజాజ్యోతి) తప్పులు లేకుండా నామినేషన్ పత్రాలు నింపాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలలో తప్పులు లేకుండా నింపేలా చూడాలన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలో మెదక్ 12, కాంగ్రెస్ 5,బిఆర్ ఎస్ 5, బీజేపీ 2 ,రామాయంపేట 7,బి ఆర్ ఎస్ 1, కాంగ్రెస్ 5, స్వతంత్ర 1 నర్సాపూర్ 3 కాంగ్రెస్ 1, స్వతంత్ర 2 , తుప్రాన్ 4, కాంగ్రెస్ 2,బీజేపీ 2 తో తొలి రోజు మొత్తం 26 నామినేషన్ లు వచ్చాయాని ఎన్నికల అధికారులు తెలిపారు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ పాఠశాల బస్సు ఘటనపై విచారణ

**డ్రైవర్ తొలగింపు,బస్సు నడపవద్దని హెచ్చరిక**



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 28: శివ్వంపేట మండలంలో నిన్న జరిగిన పాఠశాల బస్సు సంఘటనపై బుధవారం అధికారులు శ్రీకృష్ణ పాఠశాలను సందర్శించారు. బస్సుకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తదితర కీలక పత్రాలను పరిశీలించి వెరిఫై చేశారు.ఈ సంఘటన డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా జరిగిందని పాఠశాల యాజమాన్యం స్పష్టం చేసింది.డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించినట్లు యాజమా న్యం తెలిపింది.అలాగే బస్సును పూర్తిగా రిపేర్ చేసి,అర్హత కలిగిన మెకానిక్ ద్వారా ఫిట్‌నెస్ ఉందని సర్టిఫికెట్ సమర్పించిన తర్వాత బస్సును నడపాలని ఆదేశించారు. అప్పటివరకు పాఠశాల బస్సులు రోడ్లపైకి తీయరాదని యాజమాన్యానికి హెచ్చరించారు.

# చెట్టే చుట్టం.. వృక్షమే మాతృదైవం.!

నర్సాపూర్, జనవరి 28 (ప్రజాజ్యోతి) కన్నతల్లిని ఎంతలా గౌరవిస్తామో.. ప్రాణవాయువునిచ్చే చెట్టును కూడా అంతే భక్తితో పూజించాలని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.కె. హుస్సేన్ పేర్కొన్నారు. కళాశాలలోని లైఫ్ సైన్సెస్ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ప్రాంగణంలో 'మదర్ ట్రీ' మాతృ వృక్షం కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు.

**వేప చెట్టుకు.. నీరాజనం**

దశాబ్దాల చరిత్ర కలిగి, కళాశాల విద్యార్థులకు నీడనందిస్తున్న పురాతన వేప వృక్షాన్ని 'మాతృ వృక్షం'గా ప్రకటించారు. ప్రిన్సిపాల్ సమక్షంలో వాలంటీర్లు,



విద్యార్థులు చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి నీరాజనాలు అర్పించారు. అనంతరం పర్యావరణాన్ని కాపాడతామని, ప్రకృతితో మమేకమై జీవిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. "నేడు మానవుడు అభివృద్ధి పేరిట పర్యావరణాన్ని విస్మరిస్తున్నాడని, రవాణా, పారిశ్రామిక విస్తరణ వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే అనర్థాల నుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే మొక్కలు నాటడమే ఏకైక మార్గమన్నారు. ఔషధ గుణాలున్న వేప చెట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, దాన్ని తల్లిలా సంరక్షించుకోవాలని సూచించారు. పర్యావరణ స్పృహను పెంపొందించేలా ఈ కార్యక్రమానికి మార్గనిర్దేశం చేసిన జజజు, జ+= సంస్థలకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ వేడుకలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డా.బి. సురేష్ కుమార్, ఎ. శ్రీనివాస్, అధ్యాపకులు డా. రవికుమార్, రమేష్, ఆరిఫ్, మహేందర్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయకుంటే కేంద్రంపై తెగేసి పోరాడుడే

**లి లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్త సమ్మె**

**లి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**

**లి పిరామల్ ఫార్మా సమ్మెపై సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**



జహీరాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )దేశంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పెద్ద ఎత్తున కార్మికులను మోసం చేస్తుందని కార్మికులను బానిస వ్యవస్థలోకి నెట్టేందుకు కుట్ర జరుగుతుందని, అందులో భాగంగానే పెట్టుబడిదారులకు అనుకూలంగా లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగిందనీ, తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని లేకుంటే కేంద్ర ప్రభుత్వం పై తెగేసి పోరాడుడే అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు గారు హెచ్చరించారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేస్తున్నామని, ఈ సమ్మెను కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నిన్న సాయంత్రం పిరామల్ ఫార్మా పరిశ్రమ వద్ద సమ్మెకు సంబంధించిన సమావేశంలో పాల్గొన్న సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను పెట్టు బడిదారులకు దాసోహం చేస్తుందని, పెట్టు బడిదారుల కోసమే కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్ తెచ్చారని అన్నారు. కార్మిక వ్యతిరేక వి ధా నా ల ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం పై దేశ వ్యాప్తంగా సీఐటీయూ ఇతర సంఘాలు పోరాడుతున్నాయని, అందులో భాగంగానే 12 దేశ వ్యాప్త సమ్మె జరుగుతుందని ఇందులో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్, సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యూనియన్ ప్రధాన కార్యదర్శి నర్సయ్య, నాయకులు సూర్యకాంత్, నరసింహ రెడ్డి, నాగన్న, అజీమ్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటాలి జిల్లా అధ్యక్షులు పిప్పడుపల్లి మోహన్ పిలుపు

రాయికోడ్ జనవరి 28 (ప్రజా జ్యోతి) బహుజన్ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పిప్పడుపల్లి మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు బోర్గి భీమన్న ఆధ్వర్యంలో



నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశం బుధవారం నాడు నారాయణఖేడ్లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పిప్పడుపల్లి మోహన్ మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ తన సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై పోరాటమే బీఎస్పీ అజెండా అని, ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షులు మలిగి దొడ్డి పండరి మరియు నారాయణఖేడ్ ఇంచార్జ్ అనుముల తుకారం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో బీఎస్పీ పార్టీ అభ్యర్థులను గెలుపు దిశగా ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

## నారాయణఖేడ్ మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలు.. ఏ డి ఈ ఏ జీవన్ అధికారి..



కల్హే ర్. 28. జనవరి ప్రజా జ్యోతి ఈ నా రా య ‌ ణ ఖే డ్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం నుండి ప్రారంభమైన నామినేషన్ ల ప్రక్రియలో భాగంగా మొదటి రోజు 10 మంది నామినేషన్ లు దాఖలు చేసినట్లు ఏడిఈఏ జె. జగ్జీవన్ తెలిపారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ఖేడ్ మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను బుధవారం నుండి ప్రారంభమైన నామినేషన్ ప్రక్రియలో భాగంగా మొదటి రోజు 10 నామినేషన్ లు దాఖలు అయ్యాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి 5,బిఆర్ఎస్ పార్టీ తరపున 3,బిజెపి నుండి 1,స్వతంత్ర అభ్యర్థిగా 1 మొత్తం 10 మంది నామినేషన్ లు అందజేశారు అన్నారు





# కల్హేర్ మండల ట్రాక్టర్ యజమానులకు ముఖ్య గమనిక

**బి టీ రోడ్స్ పై ట్రాక్టర్లు తో కేజీవీల్స్ నడిపిస్తే సీజ్ చేసి కేసు నమోదు చేస్తాం :-ఎ ఎస్. ఐ. రవి గౌడ్.**

కల్హే ర్. 28. జనవరి ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ పరిసరాల గ్రామం ప్రాంత రైతులకు ముఖ్య సూచన బీటీ రోడ్లపై బీటీ రోడ్స్ (డాంబర్ రోడ్) పై కేజీవీల్స్ తోటి నడిపిస్తే రోడ్ దెబ్బ తిని త్వరగా గుంటలు గా మారి వాహనాలు వెళ్ళడానికి ఇబ్బంది గా మారుతున్నాయి. లక్షలు ప్రజాధనం తో వేసిన రోడ్ లను కాపాడుకోవడం మన ప్రజలందరి బాధ్యత, ట్రాక్టర్ యజమానులకు పోలీసు వారి హెచ్చరిక రోడ్ పైకి వచ్చిన పుడు పట్టీలు వేసుకొని నడపాలని విజ్ఞప్తి చేస్తున్నాం, ఎవరైనా అలాగే నడిపిస్తే ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేస్తాం.

## తొలి రోజు ఏడు నామినేషన్లు,, నామినేషన్ల ప్రక్రియకు గట్టి బందోబస్తు.. అభ్యర్థులకు అధికారుల సలహాలు,,,,,

రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 28,,,, ఎన్నికల నగార మ్రోవగానే రామాయంపేట మున్సిపాలిటీ పోటీ అభ్యర్థులు తమ తమ వార్డుల్లో తొలి రోజు నామినేషన్లు దాఖలు చేశారు ఒకటో వార్డులో బెజవాడ లావణ్య మూడో వార్డులో గగ్లో లోత్ రవి నాలుగో వార్డ్ లో బైరం శ్రావ్య ఏడో వాడిలో ఎర్రం సత్యనారాయణ పదో వార్డ్ లో మద్దెల మాధవి ఎనిశెట్టి శ్రీవాణి 11వ వార్డులో చింతల సౌమ్య నామినేషన్లు దాఖలు చేశారు

## నగారా మోగడంతో రసదాయకములో రామాయంపేట మున్సిపల్ ఎన్నికలు

రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 28,,,, ఎన్నికల నగార మ్రోవగానే రామాయంపేట మున్సిపాలిటీ పోటీ అభ్యర్థులు తమ తమ వార్డుల్లో తొలి రోజు నామినేషన్లు దాఖలు చేశారు ఒకటో వార్డులో బెజవాడ లావణ్య మూడో వార్డులో గగ్లో లోత్ రవి నాలుగో వార్డ్ లో బైరం ఏడో వాడిలో ఎర్రం సత్య నారాయణ పదో వార్డ్లో మద్దెలమాధవి ఎనిశెట్టి శ్రీవా ణి 11వ వార్డులో చింతల సౌమ్య నామినేషన్లు దాఖలు చేశారు

## కాంగ్రెస్ నేతల చొరవతో బోరు ఏర్పాటు

**సర్పంచ్ కందేగారి ఆంజనేయులు**

శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామంలో మల్లన్న గుడి వద్ద తాగునీటి సమస్య ఏర్పడిన నేపథ్యంలో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు,శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తాని సంప్రదించారు.దీనికి స్పందించిన నవీన్ గుప్తా తమ చొరవతో వెంటనే గ్రామంలో బోరు వేయించి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచుల ఫోరం అధ్యక్షులు,పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్,మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రవీందర్,పిల్లి సుధాకర్,సంద్ర విష్ణు,జాతీయ మానవ హక్కుల కమిటీ శివ్వంపేట మండల అధ్యక్షులు సంద్ర సుదర్శనం,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ సందర్భంగా సమస్యకు వెంటనే స్పందించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

# మున్సిపల్ ఎన్నికల్లో మొదలైన నామినేషన్ల పర్వం

**-అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో తొలి రోజు 18 నామినేషన్లు దాఖలు**

అందోలు, జనవరి28, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా ప్రజా ప్రతినిధుల పాలనకు దూరంగా ఉన్న మున్సిపాలిటీల ఎన్నికలకు మంగళవారం నోటిఫికేషన్ వెలువడగా బుధవారం నామినేషన్ల పర్వం మొదలయ్యింది. ప్రధాన పార్టీలు తమ బలాబలాలను నిరూపించు కునేందుకు బలమైన నాయకులను బరిలో దింపేందుకు కసరత్తు మొదలెట్టాయి. పార్టీ నాయకులతో మీటింగులు జరుపుతూ ఏ వార్డు నుండి ఎవరిని బరిలో దింపాలో వ్యూహాలు రచిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో కొన్ని పార్టీలు ముందంజలో ఉండగా మరికొన్ని పార్టీలు చతికిల పడుతున్నాయి. కొన్ని చోట్ల ప్రతిపక్ష పార్టీకి సరైన అభ్యర్థులు లేక పోటీలో ఉండే అభ్యర్థుల ఎంపిక ప్రాణ సంకటనగా



మారింది. నామమాత్రపు అభ్యర్థులను బరిలో దింపితే పార్టీ ప్రతిష్టను చేజేతులా దూరం చేసినట్లవుతుందనే ఆలోచనలో సతమతమవుతున్నారు. అందోలు–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు గాను మొదటి రోజు 11 వార్డుల్లో అభ్యర్థులు నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీ నుండి 7, బిజెపి పార్టీ నుండి మరో 7, బిఆర్ఎస్ పార్టీ నుండి 4, మూడు ప్రధాన పార్టీల నుండి తొలిరోజు మొత్తం 18 నామినేషన్లు దాఖలు చేశారు. రిజర్వేషన్ల మార్పుతో అధికార కాంగ్రెస్ పార్టీకి కొన్ని వార్డుల్లో నాయకుల మధ్య పోటీ ఎక్కువై అభ్యర్థుల ఎంపికలో నాయకుల మధ్య సమన్వయం సఖ్యత ఏర్పడాల్సిన అవసరం ఉంది. ఒకటి రెండు రోజుల్లో ఏ వార్డు నుండి ఎవరు పోటీలో ఉంటారనేది తేలిపోనుంది. అయితే టికెట్ల కేటాయింపు విషయంలో అధికార పార్టీలో పోటీ ఉన్న పోటీని అదునుగా చేసుకొని ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ కొన్ని వార్డుల్లో అభ్యర్థులను ప్రకటించకుండా వేచి చూస్తోంది. అధికార పార్టీ నుండి అసంతృప్తుల వలసలు ఉంటాయనే ఆశలో బిఆర్ఎస్ పార్టీ ఉంది. ఎవరి అడుగులు ఎటువైపో తెలియాలంటే ఒకటి రెండు రోజులు వేచి చూడాల్సిందే మరి.



PROFORMA - I

(i.e., from 28.01.2026 to 30.01.2026)

# వ్యవసాయానికి ఆధునికత తోడైతే..

**-ప్రభుత్వం సబ్సిడీపై డ్రోన్ లను అందజేయాలి: రైతు ప్రకాష్**



**అందోలు, జనవరి28, (ప్రజాజ్యోతి):** వ్యవసాయానికి ఆధునికత తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చు. రోజుల తరబడి చేసే పనులు సైతం గంటల్లో పూర్తి చేయవచ్చు. తక్కువ ఖర్చు, తక్కువ శ్రమ, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసేందుకు వ్యవసాయ యాంత్రీకరణ రైతులకు ఉపయుక్తంగా ఉంటుంది. పారిశ్రామికీకరణ కారణంగా వ్యవసాయం వైపు అడుగులు వేసే రైతన్నలు నానాటికి తగ్గిపోతున్నారు. కూలీల బెడద ఎక్కువై పెట్టుబడి రెట్టింపై వ్యవసాయం తలకు మించిన భారంగా మారుతుంది. దీనిని అధిగమించేందుకు రైతులు వినూత్న పద్ధతులను ఆశ్రయిస్తున్నారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో ఓ రైతు తాను వేసిన మొక్కజొన్న పంటకు మందును పిచికారి చేయడానికి అద్దెకు డ్రోన్ తీసుకువచ్చి మందు పిచికారి చేయించారు. ఈ విషయమై రైతును సంప్రదించగా రైతు ప్రకాష్ మాట్లాడుతూ.. కూలీల బెడదను తప్పించుకునేందుకు రైతులు వ్యవసాయ యాంత్రికరణ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ యాంత్రికరణను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చి సబ్సిడీపై రైతులకు అవసరమైన పరికరాలను అందజేయడం ద్వారా ఇది సాధ్యపడుతుందన్నారు. తాను వేసిన మొక్క జొన్న పంటకు మందులు పిచికారి చేయడానికి వేరే ప్రాంతానికి చెందిన డ్రోన్ యజమానితో ఒక ఎకరానికి 450 రూపాయల కిరాయి లెక్కన మాట్లాడుకుని తాను 4ఎకరాల్లో వేసిన మక్క జొన్న పంట పొలానికి మందులు పిచికారి చేయడం కోసం రూ.1800 ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీపై ఇటువంటి యంత్రాలను అందజేస్తే కూలీల బెడద తగ్గి, పెట్టుబడి వ్యయం కూడా తగ్గుతుందని, సమయం కూడా ఆదా అవుతుంది అని అన్నారు. ప్రభుత్వాలు సహకరిస్తే రైతులు వేరే రంగాల వైపు పోకుండా అన్నదాతలుగానే ఉంటారని అన్నారు.

## ఖేడ్‌లో గాత్రి ఆసుపత్రిలో ఆర్థో వైద్య సేవలు



నారాయణఖేడ్ జనవరి 28 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని గాత్రి ఆసుపత్రిలో ఎముకలు, కీళ్ల వ్యాధుల చికిత్సకు నిపుణులైన డాక్టర్ ఉపేందర్ సాతేల్లి ఎంబీబీఎస్ (ఓఎస్ఎం), ఎంఎస్ ఆర్థో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఎముకల నొప్పులు, కీళ్ల సమస్యలు, ఫ్రాక్చర్లు, ప్రమాదాల్లో గాయాలు, మోకాలి నొప్పులు, వెన్నెముక సంబంధిత సమస్యలకు ఆధునిక వైద్య విధానాలతో చికిత్సలు అందిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.డాక్టర్ ఉపేందర్ సాతేల్లికి ఆర్థోపెడిక్ విభాగంలో విశేష అనుభవం ఉండటంతో పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా రోగులు గాత్రి ఆసుపత్రికి వస్తున్నారు. రోగుల సమస్యలను శ్రద్ధగా విని సరైన చికిత్స అందించడం వల్ల ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు.ఎముకలు, కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వారు గాత్రి ఆసుపత్రిలో డాక్టర్ ఉపేందర్ సాతేల్లిని సంప్రదించి చికిత్స పొందవచ్చని ఆసుపత్రి వర్గాలు సూచించాయి.